PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

[illegible] నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:36 27.8.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

**డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు**

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు,కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

ఇప్పటికైనా ఆవేశం మాని ఆలోచన చేయకుంటే అనర్థం తప్పదు!

# ఉచిత కరెంట్ ఉచ్చులో ముఖ్యమంత్రి!

మొన్నటి ఎన్నికలలో ఆ నినాదం కాంగ్రెస్‌ను అధికార పీఠం ఎక్కించింది; ఆ ఫైల్‌పై పెట్టిన సంతకం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రతిష్టను ఆకాశానికి పెంచింది; ప్రభుత్వాలు తమ శ్రేయస్సును కూడా పట్టించుకుంటాయి అన్న భరోసాను రైతాంగంలో కల్పించింది; వారిలో ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తించింది. కాని ఇప్పుడదే అంశం రాష్ట్ర ప్రభుత్వాన్ని పీకల లోతు కష్టాలలోకి నెడుతున్నది; అదే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రతిష్టను పాతాళానికి దిగజార్చి వేస్తున్నది; తమను నమ్మించి మోసం చేయడంలో ఏ ప్రభుత్వమైనా ఒకటే అన్న నిరాశా నిస్పృహలను అదే రైతాంగంలో రగిలిస్తున్నది. నాలుగంటే నాలుగు నెలలలో రాజకీయాలను ఇంతగా తారుమారు చేస్తున్న ఆ నినాదం - ఉచిత కరెంటు.

ఉచిత విద్యుత్ గురించి గత ఆరేడేళ్లుగా మాట్లాడుతూనే వున్నారు మన నేతలు. దాని సాధ్యా సాధ్యాల గురించి ప్రతి ఒక్కరిలో ఎంతో కొంత అవగాహన వున్న మాట నిజం. రాజశేఖరరెడ్డి గారికైతే ఇదెంతో ప్రీతి పాత్రమైన విషయం. అందువల్లనే తన ప్రమాణ స్వీకారం వేదికపై నుంచే ఆ ఫైల్ మీద సంతకం పెట్టాడు. రాజకీయంగా కూడా అది రెండు వైపులా పదునున్న కత్తి అని కూడా ఆయనకు తెలుసు. అంత తెలిసిన వాడు ఏ కొంచం జాగ్రత్త పాటించి వుండినా ఇప్పుడింత సమస్య వచ్చేది కాదు.

ఫైల్ మీద సంతకం అయితే పెట్టాడు కాని - దాని అమలు గురించి ఏ మాత్రం ఆలోచన చేయలేదు. ఆయా రంగాలలో నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు తీసుకోలేదు. ఎదురయ్యే ఇబ్బందులు ఏమిటి, వాటిని ఎట్లా పరిష్కరించాలి అన్న చర్చకు ఆస్కారం ఇవ్వలేదు. ప్రైవేటు విద్యుత్ కర్మాగారాల వారి అధిక ధరల దోపిడీ ఆపితే చాలు - ఉచిత విద్యుత్‌కు అయ్యే ఖర్చు వచ్చేస్తుంది అని తేలికగా తీసుకున్నారు.

ఇప్పుడు ముందుకు వెళ్తే నుయ్యి, వెనక్కు వస్తే గొయ్యి; ఉచిత కరెంట్ అనే సరికి రైతులు తీగలకు కొక్కాలు తగిలించి కరెంటు వాడేస్తున్నారు. వారి వాడకానికి సరిపడా పంపిణీ వ్యవస్థ లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమై పోతు

తరువాయి 12వ పేజీలో

# రాష్ట్రాన్ని నక్సల్స్‌కు అప్పచెప్తున్నారా?

ఉచిత కరెంటు వలెనే వుంది - నక్సలైట్లతో ప్రభుత్వం జరుపుతున్న చర్చల వ్యవహారం. తొందరపాటుతనం, అవగాహనా రాహిత్యాలతో సున్నితమైన ఈ సమస్య కూడా కోతి పుండు బ్రహ్మాండం వలె తయారౌతున్నది. ఇది కూడా మొన్నటి ఎన్నికలలో నలిగిన అంశమే. తాము అధికారంలోకి వస్తే నక్సలైట్లతో చర్చలు జరిపి, తీవ్రవాద నిర్మూలనకు రక్తపాత రహిత పరిష్కారం అన్వేషిస్తామని ఎన్నికల ముందే ప్రకటించాడు రాజశేఖరరెడ్డి. ఆ మాట నిలబెట్టుకోవడం కోసం గద్దెనెక్కిన వెంటనే చర్చల ప్రక్రియ ప్రారంభించాడు. అంత వరకు బాగానే వుంది. కాని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చూపినంత చొరవ నక్సలైట్లు చూపలేదు. ఎట్లైనా చర్చలు ప్రారంభం కావాలి అనే వుద్దేశంతో ప్రభుత్వం ఒక్కొక్క మెట్టు దిగి వచ్చేకొద్దీ, నక్సల్ నేతలు ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ, ప్రభుత్వ అస్తిత్వాన్ని ప్రశ్నించే స్థాయికి వెళ్లిపోయారు. ఎంతో తెలివి, చాకచక్యాలతో వారు పన్నిన వలలో పూర్తిగా చిక్కుక పోయింది రాష్ట్ర ప్రభుత్వం.

## ఎవరికీ చిత్తశుద్ధి లేని చర్చలెందుకు?

మూడు నెలలైంది - చర్చల ప్రక్రియ ప్రారంభమై. తాను చిత్తశుద్ధితో వున్నాను అని నిరూపించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చాలా చర్యలే చేపట్టింది. పీపుల్స్‌వార్‌తో సహా పలు విప్లవ సంస్థలపై వున్న నిషేధాన్ని ఎత్తివేసింది; వారు స్వేచ్ఛగా గ్రామాలలో తిరిగి రాజకీయ ప్రచారం చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది; పోలీసు గాలింపు చర్యలు, ఎన్‌కౌంటర్లు, గస్తీలు పూర్తిగా ఆగిపోయాయి. ఒక రకంగా చెప్పాలంటే పోలీసు వ్యవస్థకు కాళ్లు, చేతులు కట్టి పడేసింది రాష్ట్ర ప్రభుత్వం. నక్సల్ ప్రతినిధులు వరవరరావు, గద్దర్ వంటి వారు బహిరంగ సభలు నిర్వహిస్తూ; ప్రభుత్వం పైనా, పోలీసు అధికారుల పైనా తిట్ల వర్షం కురిపిస్తున్నా వూరకే వుండిపోతున్నది; తతిమా రాజకీయ పార్టీలతో పాటుగా, స్వచ్ఛంద సంస్థలతోను పలు సమావేశాలు నిర్వహించింది; కేంద్రం అనుమతి తీసుకున్నది; చర్చలకు తమ ప్రతినిధులను ప్రకటించింది; పీపుల్స్‌వార్‌తో సహా చర్చలకు వచ్చే అన్ని విప్లవ పార్టీల నేతలు నిర్భయంగా తిరిగి అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లడానికి దారి చూపిస్తామని హామీ ఇచ్చింది. ఒక రాష్ట్ర ప్రభుత్వం, తీవ్రవాద సంస్థలకు ఇన్ని సౌలభ్యాలు కల్పించడం చరిత్రలో ఇదే ప్రథమం.

అయితే ఇవన్నీ ఏకపక్షం చర్యలుగా కన్పడుతున్నాయే తప్ప - నక్సలైట్ల నుంచి ఆశించినంత స్పందన రావడం లేదు. మూడు నెలలుగా గడిచి పోతున్నా

తరువాయి 12వ పేజీలో

శుభ ప్రారంభం

తేది: 03.09.2004 ఉ 10.00 గం॥

అందరూ ఆహ్వానితులే

**శ్రీధర్ స్కిన్ & కాస్మటాలజి క్లినిక్**

సండే మార్కెట్ ఎదురుగా, సుబ్రహ్మణ్య స్వామి గుడి వెనుక, గాంధీనగర్, నెల్లూరు - 1.

| శ్రీధర్ హాస్పిటల్ కాంప్లెక్స్ ప్రారంభకులు | కాస్మటాలజి క్లినిక్ ప్రారంభకులు | కన్సల్టేషన్ రూం ప్రారంభకులు | డయాగ్నస్టిక్ క్లినిక్ ప్రారంభకులు | ఫార్మసి ప్రారంభకులు |
|---|---|---|---|---|
| శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి, ఎమ్పీ మాజీ ముఖ్యమంత్రి, ఛైర్మన్: పెట్రోలియం కార్పొరేషన్ కమిటీ | శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి ప్రాథమిక విద్యా శాఖామాత్యులు | శ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఎమ్మెల్యే, నెల్లూరు | శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే., రాపూరు | శ్రీ కె.వి.రత్నం డైరెక్టర్ : రత్నం గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ |

ప్రత్యేకతలు: మైక్రో డెర్మబ్రేషన్, ఎలక్ట్రోకాటరి, అయాన్టో ఫోరసిస్, కెమికల్ పీలింగ్, గన్ షాట్ పద్ధతి ద్వారా చెవులు కుట్టుట, పువా థెరపి, డెర్మోజెట్, పంచ్ బయాప్సి.



డా॥ సి.శ్రీధర్‌రెడ్డి, M.B.B.S., D.D., స్కిన్ స్పెషలిస్ట్

## కుట్ర

12వ పేజీ తరువాయి

ప్రతి సంస్థకు తప్పని సరిగా మన రాష్ట్రంలో కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ వుండాలని షరతు పెట్టారు. విదేశీ సంస్థలతో జాయింట్ వెంచర్ ఒప్పందం చేసుకోవాలనుకునే వారికి. అంత స్వల్ప వ్యవధిలో అలివి కాని పని ఇది. అయితే చివరి కొచ్చేసరికి - ఎంపికైన తొమ్మిది మందికి మాత్రం ఈ షరతును సడలించారు. టర్నోవర్, నెట్వర్త్ వంటి షరతులన్నిటిలో ఈ మోసమే జరిగింది. ఒక పథకం ప్రకారం, స్పష్టమైన ఎత్తుగడతో ఈ ఎంపిక జరిగింది అనేది స్పష్టం. ఆ పథకం ఉద్దేశం ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

46వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను కేవలం తొమ్మిది మంది కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం దుర్మార్గమైన నేరం. టెండర్ల ప్రక్రియ ప్రాథమిక సూత్రం - పోటీ వాతావరణం కల్పించడం. రాష్ట్రంలో 3600 మంది ఫస్ట్క్లాస్ కాంట్రాక్టర్లున్నారు. వారందరినీ ప్రక్కన పెట్టి తొమ్మిది మందిని అన్ని పనులు పంచుకోమని అవకాశం కల్పిస్తే ఏమి జరుగుతుందో చెప్పనవసరం లేదు. అందినంత దోచుకుంటారు. ఆ దోపిడీ వేల కోట్లలోనే వుంటుంది ప్రజా ధనాన్ని ఇంత పచ్చిగా, నిస్సిగ్గుగా, బహిరంగంగా కాంట్రాక్టర్లకు దోచి పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న తీరు చూస్తుంటె బాధ కల్గుతున్నది; ఆవేదన రగులుతున్నది. ప్రతిపక్షాలు దీనిపై అసెంబ్లీ లోపల, బయట పెద్ద రచ్చ చేశాయి; దిన పత్రికలన్నీ వరసబెట్టి విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. కాని ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు. తమ పని తాము చేసుక పోతున్నారు. ఆలస్యం జరిగితే ఏమి ఆటంకాలు వస్తాయోనని, త్వరపడి పనులు అప్పచెప్పేస్తున్నారు. ఇప్పటికే 4300కోట్ల రూపాయల పనులను ఇచ్చేశారట; మరొక వారం పదిరోజులలో మరొక 6వేల కోట్ల రూపాయల పనులు ఇస్తారట. ఎంత దుర్మార్గం ఇది?

ఎందువల్లనో తెలుగుదేశం పార్టీ కూడా ఈ విషయంలో చూపవలసినంత చొరవ చూపడం లేదు. ఎంపికైన తొమ్మిది మంది కాంట్రాక్టర్లలో అధిక భాగం వారికి సన్నిహితులు కావడమే అందుకు కారణమని చెప్తున్నారు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు జనాన్ని దోచుకుని మూటలు కట్టుకోబోయే వేల కోట్లలో అధికార పార్టీకి కాక, ప్రతిపక్షానికి కూడా నాలుగు ఎంగిలి మెతుకులు విదిలిస్తారన్న ఆశ తెలుగుదేశం పార్టీని మౌనవ్రతం పూనేటట్లు చేసిందేమోనన్నది ఒక సందేహం.

త్వం లేదని పత్రికలు కోడై కూస్తున్నాయి. ఎక్కువ ధరకు వేసిన కాంట్రాక్టర్లు 46 వేల కోట్ల పనులకు ఎంపికైన తొమ్మిది మందిలో భాగస్వాములు కావడం ఇక్కడ ప్రత్యేకంగా గుర్తించాలి. మరొక విచిత్రం ఏమిటంటే సాంకేతికంగా అర్హత కోల్పోయిన వారిలో కూడా ఇద్దరు - ఆ తొమ్మిది మందిలో వున్నారు. అంటే 300కోట్ల పని చేయడానికి అర్హత లేదని అధికారులు నిర్ణయించిన వారికి 3000 కోట్ల రూపాయల ప్రాజెక్టులు అప్పచెప్పబోతున్నారన్న మాట.

కాంట్రాక్టర్లు తమ తమ లాభం కోసం పెంచే ధరల భారం చివరకుపడేది రైతుల మీదనే. ఈ ప్రాజెక్టులు కట్టడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. బ్యాంకుల నుంచి అప్పు తీసుకుని కట్టబోతున్నారు. ఆ అప్పు వడ్డీతో సహా తిరిగి చెల్లించాలి. అందుకు ప్రభుత్వం తలపెడుతున్న మార్గం - రైతుల నుంచి నీటి తీరువా వసూలు. ఒక్కొక్క ప్రాజెక్టు వల్ల కొత్తగా ఏర్పడబోయే ఆయకట్టులో ప్రతి ఎకరాకు ఇంత అని నీటి తీరువా నిర్ణయించి, వసూలు చేసి, అప్పు తిరిగి చెల్లించాలన్నది ప్రభుత్వ ఆలోచన. అంటే ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంత ధర పెరిగితే అంత ఎక్కువగా రైతులే తమ స్వేదం నుంచి చెల్లించాలన్న మాట. బక్క చిక్కిన రైతు కడుపు కొట్టి, బలిసిన కాంట్రాక్టర్లకు దోచి పెట్టడానికి జరుగుతున్న ఈ ప్రయత్నాన్ని సహించడం ఏ పౌరుడికి సాధ్యం కాదు.

ఇవన్నీ చూస్తుంటే, పత్రికలలో చదువుతుంటే ఎవరికైనా కడుపు మండడం సహజం. వీటిపై పత్రికలలో పుంఖాను పుంఖాలుగా వార్తలు వచ్చాయి. అవేవీ తన కళ్లలో పడనట్లే, తన చెవులకు విన్పడనట్లే వుండిపోవడమే కాక; మరింత త్వరితంగా ఆ కాంట్రాక్టర్లకు పనులు అప్పచెప్పడానికి తాపత్రయ పడుతున్నది ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో పత్రికలలో ఒక విమర్శ వస్తే దానిపై కనీస పాటి దృష్టి పెట్టడం ప్రభుత్వాల ధర్మం. ఆ ధర్మాన్ని పాటించని నేతల దుర్మార్గాలను అడ్డుకోవాలంటే కోర్టులు ఒక్కటే శరణ్యం అన్పించింది. అందువల్లనే కేసు దాఖలు చేశాను.

ఒక పాత్రికేయుడిగా పత్రికా వార్తలకు పరిమితం కాకుండా; కేసులు, కోర్టులతో పనేమి అని అడగవచ్చు. కాని పత్రికలలో వ్రాసే వార్తలకు విలువ లేనప్పుడు సమాజం పట్ల బాధ్యత ఎరిగిన పౌరుడిగా కోర్టును ఆశ్రయించడం నా పరిధిని మించి ప్రవర్తించడం కాదు అనే నమ్మకంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాను. దీనికి పాఠకుల అండ, ఆశీర్వాదం లభిస్తాయని నా ఆశ.



తాము చేసిన సంఘ సేవకు నెల్లూరులోని మహిళా మండళ్ల నేతలు వసుంధరాదేవి, తిలోత్తమాదేవి, కె.వి.వరలక్ష్మిలను సన్మానిస్తున్న ఢిల్లీ తెలుగు కళా సంఘం ఛైర్మన్ కె.పద్మజ.

## సణుగుడు

2వ పేజీ తరువాయి

పద్ధతిలో పిలిచిన టెండరే. మొత్తం తొమ్మిది మంది టెండర్లు వేశారు. వారిలో ముగ్గురి టెండర్లు సాంకేతికంగా అర్హత కోల్పోయాయి. ఆరుగురు రంగంలో మిగిలారు. మొదటి కాంట్రాక్టర్ 268 కోట్లకు టెండర్ వేస్తే; తతిమా ఇద్దరు 422కోట్లు, 413 కోట్లకు వేశారు. దీని అసలు ఎస్టిమేట్ విలువ 320 కోట్లు. అంటే 300కోట్ల ప్రాజెక్టు మీద 155 కోట్లు అదనమన్న మాట. తక్కువ ధరకు వేసిన కాంట్రాక్టర్ను రంగం నుంచి తప్పించడానికి అధికారులు వేయని ప్రయ



